నవతరం
నేటితరం కోసం...
ఆదివారం 22 ఫిబ్రవరి 2026

# రెడీమిక్స్ వాహనాల బరితెగింపు












రెడీ మిక్స్ వాహనాన్ని నిర్లక్ష్యంగా నడిపిన డ్రైవర్



ద్విచక్ర వాహనదారున్ని మసిపూసి మారేడుకాయ చేసిన రెడీ మిక్స్ లారీ యజమాని






RC STATUS

TS08UF7395
Goods Carrier(HGV)
Fuel: DIESEL
2518C/4 RMC DAYCAB(10.00-20:16
ASHOK LEYLAND LTD
RTA MEDCHAL, TELANGANA

Status: Fitness Expired
Emission norms: BHARAT STAGE IV


Owner Name: *** *** ******* ***E
Registration Date: 02-Apr-2019

Validity
Fitness/REGN: 12-Feb-2026





ముందు టైర్ ఎక్కిన తర్వాత వెనుక టైర్ ముందుకు పడిపోయిన పల్సర్ వాహనం




- **శ్రీ సాయి అక్షర ఎంటర్ప్రైజెస్ యాక్సిడెంట్ కేసులో యజమాని బరితెగింపు**
- **ఫిట్నెస్ లేని వాహనాలతో బిజినెస్**
- **నో ఎంట్రీ సమయంలో పోలీసులకు చుక్కలు చూపిస్తున్న కేటుగాళ్ళు**
- **11 ట్రాఫిక్ చాలాన్లు ఒకే వాహనం పై...**
- **భయంకరమైన డ్రైవింగ్ తో ఇతర వాహనాలు దుగ్గుదుగ్గు**
- **న్యాయం కోరినవారిపై బెదిరింపులు**
- **ఆక్సిడెంట్ స్పాట్ కి పోలీసులు వచ్చినా నో కేస్**
- **ఈ నెల 7 న ఓ బైకర్ ను ఢీకొన్న శ్రీ సాయి అక్షర ఎంటర్ప్రైజెస్ రెడీ మిక్స్ భారీ వాహనం**
- **కేసు నమోదు చేసి ఇకనైనా న్యాయం చేయాలంటున్న బాధితుడు**

కుత్బుల్లాపూర్, నవతరం: అసలే భారీ వాహనం.. అందులోనూ ఓవర్ లోడ్.. మద్యం మత్తులో డ్రైవరు.. నో ఎంట్రీ సమయంలో బిజినెస్.. ఇలా ఎన్ని చెప్పుకున్నా తక్కువే సదరు శ్రీ సాయి అక్షర ఎంటర్ప్రైస్ యజమానుల బరితెగింపు. ఇదంతా ఎక్కడో కాదు, గాజులరామారం సర్కిల్.. జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ కేటుగాళ్లు బరితెగించి తమ సొంత లాభం చూసుకుంటున్నారే తప్ప.. ఎదుటివారు నాశనం అయినా పర్వాలేదు. సరిగ్గా ఫిబ్రవరి 7 వ తారీఖున (అంటే ఇదే నెలలో) జరిగిన తతంగం. సరిగ్గా గాజులరామారం నవీన్ వైన్స్ కి దగ్గరలోని పెట్రోల్ బంక్ కు ఆనుకుని ఉన్న ఓ ప్రైవేట్ వెంచర్ ముందు జరిగిన ఓ ఘోరమైన ఘటన. రోడ్డున వెళ్ళే ప్రతొక్క మనిషి, అబ్బా.. ఎంత ఘోరం తప్పింది..? నీ అదృష్టం బాగుంది, లేకపోతే.. సదరు బైక్ పై వెళ్ళే వ్యక్తి కి ఏమైనా అయ్యుంటే నువ్వు సరిపోయేవాడివి కాదు. అంటూ దారిన పోయే.. మానవత్వం ఎంతోకొంత మిగిలివున్న వ్యక్తులు అన్న మాటలు. దీంతో ఊపిరి పీల్చుకున్న బాధితుడు నాకు ఏదైతేనేం కొద్దిపాటి గాయాలతో బయట పడ్డాను దేవుడు చల్లగా చూశాడు ఈ రోజు అనడంతో.. అప్పటికే చెమటలు కక్కుతున్న రెడీ మిక్స్ వాహనం యజమాని సరే నాపై కేసులు ఏమీ పెట్టవద్దు నీ వాహనానికి కావాల్సిన రిపేర్లు నేను చెపిస్తాను అంటూ మస్కా కొట్టి, అప్పటికే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులను సైతం బురిడీ కొట్టించి నిండు లోడ్ తో ఉన్న వాహనాన్ని చాకచక్యంగా రోడ్డుపక్కనుండి భవన నిర్మాణస్థలానికి తరలించి ఖాళీ చేయించారు. అనంతరం పోలీసులను సైతం బురిడీ కొట్టించి అక్కడినుంచి పంపించివేశాడు. అనంతరం ఆక్సిడెంట్ లో నుజ్జునుజ్జు అయిన పల్సర్ వాహాన్ని ఒక ట్రోలీ వాహనంలో రిపేర్ నిమిత్తం తరలించారు. ఇంతలోనే సదరు రెడీ మిక్స్ వాహన యజమాని ప్లేట్ ఫిరాయించాడు. బాధితుడు రామ్ ప్రసాద్ వాహన రిపేర్ ఖర్చులు ఇస్తానని చాకచక్యంగా తప్పించుకున్న రెడీ మిక్స్ వాహన యజమాని ఏం చేసుకుంటావో చేసుకో.. ఇప్పుడు డబ్బులు లేవు, పోలీసులు నేను చెప్పినట్టు వింటారు. నీకు దమ్ముంటే పోలీస్ స్టేషన్ కు రా.. అంటూ మేకపోతూ గాంభీర్యం చూపిస్తున్నాడు. అంతా అయిపోయిందనుకున్న విషయం మళ్ళీ తెరపైకి రావడంతో బాధితుడు రాం ప్రసాద్ లాబోధిబోమంటున్నాడు. వివరాల్లోకి వెళితే, గత 7వ తారీఖున గాజులరామారం నవీన్ వైన్స్ ముందున్న పెట్రోల్ బంక్ పక్కనే ఓ కన్స్ట్రక్షన్ కంపెనీ కి రెడీ మిక్స్ సప్లయ్ చేస్తున్న టీఎస్ 08 యుఎఫ్ 7395 అనే భారీ రెడీ మిక్స్ వాహనం పక్కనే వెళుతున్న టీఎస్ 07 ఈఎన్ 4270 నంబర్ గల పల్సర్ వాహనాన్ని ఢీకొని వాహనదారున్ని గాయాలపాలు చేసింది. తక్షణమే స్పందించిన జగద్గిరిగుట్ట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ క్లియర్ చేశారు. స్వల్ప గాయాలతో భారీ ప్రమాదం నుండి బయటపడిన టూ వీలర్ వాహనదారుడు తేరుకుని భారీ వాహనం ముందు టైర్ కిందపడి వెనుక టైర్ కి మధ్యలో వచ్చిన తన వాహనాన్ని చూసి దిగ్భ్రాంతికి లోనయ్యాడు. ఇంతలోనే స్పందించిన స్థానికులు అతడికి ధైర్యం చెప్పే ప్రయత్నం చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న రెడీ మిక్స్ భారీ వాహనం యాజమానులైనటువంటి రౌడీ బ్రదర్స్ నక్క వినయాలు ప్రదర్శించి అప్పటివరకు బాధితుడికి న్యాయం చేస్తామని నమ్మబలికారు. ఇంతటితో అంతా అయిపోయిందనుకుంటే.. కథ మళ్ళీ మొదటికి వచ్చింది. దీంతో స్థానిక పోలీసులుకు సైతం పప్పులో కాలేసినట్టైంది. పోలీసులు ఘటనా స్థానికి సకాలంలో చేరుకున్నా కనీసం కేసు నమోదు కాలేదు కదా బాధితుడికి న్యాయం కూడా జరగలేదని ఘటనా స్థలాన్ని చూసిన స్థానిక ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

## నో ఫిట్నెస్.. ట్రాఫిక్ చలాన్లు 11

ఆక్సిడెంట్ చేసిన రెడీ మిక్స్ వాహనానికి ఫిట్నెస్ లేదు.. భారీ వాహనాలతో వ్యాపారం చేసే కమర్షియల్ వాహనానికి కనీసం ఫిట్నెస్ కూడా లేదు. ఫిట్నెస్ అయిపోయి ఇప్పటికీ వారం గడుస్తున్నా కనీసం ఫిట్నెస్ చేసుకోవాలన్న ధ్యాస కూడా సదరు శ్రీ సాయి అక్షర ఎంటర్ప్రైజెస్ కంపెనీ యాజమాన్యానికి లేకపోవడంతో వీరి నిర్లక్ష్య వైఖరి బట్టబయలైంది. ఘటన జరిగినప్పటి నుండి ఒక గంట సేపటివరకు వాహన యజమానులు పాయింట్ కు వచ్చేవరకు వాహన డ్రైవరు కనీసం పోలీసులకు తన డ్రైవింగ్ లైసెన్స్ చూపించకపోవడం, పోలీసులు కనీసం వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించకపోవడం, సదరు ఘటనకు కారణమైన భారీ వాహనానికి 11 ట్రాఫిక్ చలాన్లు ఉండటం.. అవీ పూర్తిగా నో ఎంట్రీ సమయంలో పడినవి కావటం.. వీరి పూర్తి నిర్లక్ష్యాన్ని తెలుపుతున్నాయి. ఓ వైపు ఫిట్నెస్ లేదు, మరోవైపు 16,000 రూపాయల ట్రాఫిక్ చలాన్లు.. మరోవైపు డేంజరస్ డ్రైవింగ్.. ఇదంతా గమనిస్తుంటే మమ్మల్నేరేం చేయలేరు. మాకు డబ్బులే ముఖ్యం అన్నట్టుంది యవ్వారం.

## బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోండి

ఇకనైనా తన నిర్లక్ష్య ధోరణితో నువోకో కంపెనీతో ఒప్పందం పెట్టుకుని అటు ట్రాఫిక్ నియమాలు, ఇటు మోటార్ వెహికిల్ చట్టాలు పాటించకుండా.. ఎదుటివారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న శ్రీ సాయి అక్షర ఎంటర్ప్రైజెస్ యాజమాన్యం పై చర్యలు తీసుకుని, సదరు వాహనాన్ని తమ కంపెనీ తో బిజినెస్ భాగస్వామ్యం చేసుకున్న హెచ్ఏఎల్ కాలనీ పక్కనే ఉన్న నువోకో కంపెనీలో గల అన్నీ రెడీ మిక్స్ వాహనాలపై దర్యాప్తు నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక రోడ్ ట్రాన్స్పోర్ట్ అధికారిని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారు. అలాగే, ఆక్సిడెంట్ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబీకులు జగద్గిరిగుట్ట పోలీసులను కోరుకుంటున్నారు.

